విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 24 జనవరి 2023

ప్రైవేటీకరణను అడ్డుకుందాం...విశాఖ ఉక్కును కాపాడుకుందాం

విశాలాంధ్ర-డోన్ : బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందాం...విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందామని ఏఐటీయూ జిల్లా కార్యదర్శి పి. సుంకయ్య అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుకరణ ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలువు మేరకు డోన్ ఆర్డీవో కార్యాలయం ముందు నిరహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏఐటీయూసీ డోన్ నియోజవర్గ కార్యదర్శి అబ్బాస్ నిర్వహించగా... జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, సీపీఐ ప్యాపిలి మండల కార్యదర్శి వెంకటేష్ , డోన్ మండల కార్యదర్శి పులిషేకర్,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్య ప్రతాప్ మాట్లాడుతు విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేలమంది రైతుల త్యాగాలతో, కమ్యూనిస్టు పార్టీ 67 మంది శాసనసభ్యులు, 7 గురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో 'ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు 'ను సాధించారని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా, సొంత గనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా నడుస్తున్నదన్నారు. నేడు 35 వేలమంది పర్మినెంటు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 వేల కోట్లు పన్నులు, ఇతర డివిడెండ్లు రూపంలో సమకూర్చిందన్నారు. కేంద్ర బి.జె.పి. సర్కార్ ప్రైవేటీకరిస్తానని తెగేసి చెపుతున్నది వారు మండి పడ్డారు. 2021 జనవరి 27న ప్రైవేటీకరణకు పావులు కదుపుతూ ప్రకటన చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి కార్మికులు,ప్రజలు బుద్ధి చెప్పాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, నాయకులు ఎస్తేరమ్మ, జులేక,ఏఐటీయూసీ నియోజవర్గ అధ్యక్షుడు పుల్లయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేంద్ర, మహిళా సమైక్య నాయకురాలు దేవమణి, మాలతి, మేస్త్రి యూనియన్ నాయకులు భాస్కర్, చిన్న వ్యాపారుల సంఘం నాయకుడు చిన్న ,పాలిష్ కటింగ్ యూనియన్ నాయకులుప్రసాద్, తాజ్ ఉదెన్,ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ నాయకులు 70 మంది పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్: పట్టణంలోని రెవిన్యూ డివిజనల్ ఆఫీసు వద్ద సిపిఐ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరసన చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి మాట్లాడుతూ బీజేపీ ప్రవేటీకరణ విధానాలను మనుకోవలని డిమాండ్ చేశారు. 32 మంది ప్రజల బలి దానాలతో, 26 వేల మంది రెత్తుల త్యాగలతో, 67 మంది శాసనసభ్యులు, 7 గురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో ఆంధ్రుల హక్కు-విశాఖ ఉక్కు సాదించడం జరిగిందన్నారు. ఈ నేల 25 వ తేదీన కలెక్టర్ ఆఫీసుల ఎదుట నిరసన అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలువునిచ్చారు. ఏఐటీ యూసీ తాలూకా కార్యదర్శి కే. శ్రీనివాసులు, పాములపాడు మండల సహాయ కార్యదర్శి ప్రతాప్, ఏఐటీ యూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్సులు ఇమామ్, అహమ్మద్ హుస్సేన్, ఏఐటీయూసీ నాయకులు లల్లు, హుస్సేన్, సయ్యద్, మాబాష, ఎఐ ఎస్ ఎఫ్ నాయకులు దినేష్ పాల్గొన్నారు.

అభివృద్దే ప్రభుత్వ ద్యేయం

విశాలాంధ్ర-డోన్ : అభివృద్ధి చేయడమే మా ధ్యేయమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో మార్కెట్ యార్డు చైర్మన్ గా ప్యాపిలి పట్టణానికి చెందిన వైసీపీ నేత రాజా నారాయణమూర్తి తో పాటు వైస్ చైర్మన్ గా గొల్ల భారతిలు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు దిలీప్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. చెరువులకు హంద్రీనీవా నీరందించి నియోజకవర్గంలో 10 వేల ఎకరాలకు సాగునీరు అందజేస్తామన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజనారాయణమూర్తి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు. వైసిపి పార్టీకి, మంత్రి రాజారెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు పుల్లారెడ్డి, రామచంద్రుడు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్న కేశవయ్య గౌడ్, మిట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, జడ్పిటిసి రాజ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ రాజేష్,మార్కెట్ యార్డ్ సెక్రటరీ ఆదినారాయణ,వైసీపీ నేతలు పాల్గొన్నారు.

తాగు నీరు కలుషితం

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలం లోని ముత్యాలపాడు గ్రామంలో ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే పైపు లైను కు లీకేజి ఏర్పడింది.గ్రామంలో ప్రధాన ట్యాంకు ద్వారా నీరు వెళ్ళే పైపులైన్ ఎస్పిజి చర్చి సమీపంలో లీకేజి ఏర్పడి నీరు నిల్వ ఉంటోంది. లీకేజి ఏర్పడిన చోట గోతి ఏర్పడి నీరు నిల్వ ఉండటంతో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉంది.ఈ లీకేజి గోతి ప్రధాన హదారి ప్రక్కనే ఉండటంతో వాహనదారులు ఆదమరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - నంద్యాల : మున్సిపాలిటీలో వివిధ వార్డులలోని కాలువల్లో పూడికలు తీసినట్లు తప్పుడు బిల్లులు పెట్టి తొమ్మిది లక్షలు డ్రా చేసినట్లు వస్తున్న వార్తపై సమగ్ర విచారణ జరిపించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బరాయుడు, ఏఐటీ యూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఆళ్లగడ్డ సిపిఐ కార్యదర్శి భాస్కర్, గోస్పాడు సిపిఐ కార్యదర్శి హరినాథ్ మహానంది కార్యదర్శి సామెల్ గోస్పాడు సిపిఐ సహాయ కార్యదర్శి జీలాన్ భాష తెలిపారు.

రూ.5 లక్షలతో ప్రహరీ నిర్మాణం

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో ముస్లిం మైనారిటీ స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులతో నిర్మాణం పనులు ప్రారంభించినట్లు పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ నిధులనుండి మండల అధ్యక్షురాలు బుడ్డా భాగ్యమ్మ నిధులు కేటాయించడంతో ముస్లింల స్మశానవాటికకు ప్రహరీ గోడ నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ అమీర్ అహ్మద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఎస్సీ సబ్ ప్లాన్ అసలు అమలవుతుందా...?

విశాలాంధ్ర-పాణ్యం : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం కాల పరిమితిని మరో 10 ఏళ్ల పొడ గిస్తూ. జీవో ఎం.ఎస్. నెం.7 ను విడుదల చేస్తూ.ఆర్డినెన్స్ ను జారీ చేయడం పేపర్లకే పరిమితమని పాణ్యం నియోజకవర్గ మాల మహానాడు కార్యదర్శి దేవ దత్తు మాట్లాడారు. సోమవారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలని అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ. ఎన్ని సంవత్సరాలు పొడిగించామన్నది ముఖ్యం కాదు , ఎన్ని వేల కోట్లు కేటాయించి దళిత, గిరిజనుల అభివృద్ధికి కృషి చేశారో లెక్కలు చూపించాలని కోరారు.

సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం డ్రైవర్స్ కాలనీలో 40 లక్ష లతో నిర్మించిన 3 వ సచివాలయంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి అందాలన్న లక్ష్యంతో ఏర్పాటైన వ్యవస్థనే సచివాలయ వ్యవస్థ అన్నారు. సంక్షేమం సారథిగా వర్ధిల్లు తున్నాడని కొనియాడారు. అలాగే మండల పరిధిలోని ఆర్.కొత్త పల్లె నుండి బుక్కా పురం వరకు 42 లక్ష తో వేసిన రోడ్డు ను ప్రారంభించి,బుక్కా పురం వరకు పాదయాత్ర చేశారు.ఆయా కార్యక్రమాలలో ఆర్డీవో వేంకట రెడ్డి,ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి,కన్వీనర్ లక్ష్మీ రెడ్డి, కౌన్సిలర్స్ చింతా నాగిరెడ్డి, దస్తగిరి గిరి,ఇబ్రహీం,నాయకులు మూర్తుజా వలి,భాస్కర్ రెడ్డి,రమేష్ రెడ్డి,పిట్టల జాకీర్,గోరుమాను కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

మెస్ చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికార ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని జగనన్న గోరుముద్ద పథకానికి మెస్ చార్జీలు

పెంచకుండా కార్మికులను ఇబ్బందులు గురి చేయడం తగదని తక్షణమే మెస్ చార్జీలు పెంచి వేతనాలు పెంపుదల చేయాలని ఎపి మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ దాస్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రము లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జగన్నన్న గోరుముద్ద పేరుగా మార్చి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా పథకాన్ని నేరుగార్చే ప్రయత్నం చేసినది అని అన్నారు. మెస్ చార్జీలు వేతనాలు పెంచకుండా కార్మికులను వేధింపులకు గురి చేస్తే రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చలో విజయవాడకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మిదేవి, వెంకటరమణ, నాగమ్మ మౌలాబీ, రాధ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయించడం తగదు

విశాలాంధ్ర-నందికొట్కూరు : నియోజకవర్గ పరిధిలోని పగిడాల మండల టిడిపి నాయకులు పై అక్రమ కేసులు బనాయించి రాత్రికి రాత్రి అరెస్టు చేయడం సరికాదని టిడిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, నందికొట్కూరు ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు సబ్ జైల్లో ఉన్నటువంటి టిడిపి నాయకులు పలుచాని బ్రదర్స్‌ను గౌరు వెంకటరెడ్డి పరామర్శించి ఏమి భయపడవద్దు ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నందికొట్కూరు నియోజవర్గంలో శాంతిభద్రతలకు కరువైందన్నారు. గ్రామాలలో వైసిపి నాయకులు చిన్న చిన్న ముతా నాయకులతో గొడవలు, అల్లర్లు, దౌర్జన్యాలు చేయడం చాలా ఎక్కువైందని ఇది రాజకీయ పరిణామాలకు వ్యతిరేకమన్నారు. మొదటి నుంచి పోలీసు వ్యవస్థను గౌరవిస్తున్నామని గ్రామాలలో చిన్నచిన్న గొడవలు వచ్చినప్పటికీ మేము పోలీసు వారి దృష్టికి తీసుకువెళ్లే వారమ్మనారు.

అనుమతులిచ్చి...ఆంక్షలా ?

విశాలాంధ్ర - నంద్యాల : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 27నుండి ప్రారంభించతలపెట్టిన పాదయాత్రకు వైసిపి ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు ఇచ్చి సవాలక్ష కండీషన్లు పెట్టడం ప్రజాస్వామ్యనికి సంకెళ్లు వేయడమే అని నంద్యాల మాజీ ఎమ్మెల్యే, టిడిపి

నంద్యాల నియోజకవర్గం ఇన్చార్జి భూమా బ్రహ్మ నందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన నంద్యాల పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ జీఓ నంబర్ 1ని వైసిపి ప్రభుత్వం హడావిడిగా తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కెందుకు కుట్ర పన్నిందని న్యాయస్థానం సైతం ఈ జీఓను ప్రాథమికంగా సస్పెండ్ చేసిన విషయాన్ని భూమా గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు కల్పించినా తమ నేత లోకేష్ యువగలం పాదయాత్ర జరుగుతుందని భూమా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ పాల్గొన్నారు.

పప్పు శనగ విత్తనం పంట పరిశీలన

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని చింతలాయిపల్లి గ్రామానికి చెందిన అంబటి రామేశ్వర్ రెడ్డి అనే రైతు రబీలో సాగు చేసిన కొత్తరకం పప్పు శనగ పంటను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సోమవారం పరిశీలించారు. పంటను పరిశీలించి పలు వివరాలను రైతు నుండి ఆయన అడిగి తెలుసుకున్నారు. పంట సాగుకు తీసుకోవలసిన చర్యలు, నీటి తడులావసరమా, ఎకరానికి ఎన్ని కేజీలు విత్తనాలు, సాగు ఖర్చు,ఎరువులు వినియోగము తదితర వివరాలను అడిగారు. రెండు ఎకరాలలో మహారాష్ట్రకు చెందిన పూలే విక్రమ్ విత్తనం, 15 ఎకరాలలో ఎన్బీఈజీ452 విత్తనం రకం శనగ సాగుచేసినట్లు రైతు తెలిపారు.

పాల బోనస్ అందేది ఎప్పుడో ?

విశాలాంధ్ర-రుద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమం కోసం పాల ఉత్పత్తిదారులకు రెండు రూపాయల బోనస్ ను అందిస్తుంది. అయితే మండలంలోని పలు గ్రామాలలో 40 పాల సేకరణ కేంద్రాలు ఉండగా అందులో ఒక రోజుకు 4 వేల ఎనిమిది వందల పాల లీటర్లను మండల కేంద్రంలోని ప్రభుత్వ పాల డైరీ కి వస్తుండగా వీరందరికీ ప్రభుత్వం అందించే రెండు రూపాయల బోనస్ ఇంతవరకు రాలేదని పలువురు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న పాల రైతులు ఆరోపిస్తు న్నారు.ఇదే విషయంపై డైరెక్టర్ శివ శంకర రెడ్డి ని వివరణ కోరగా ప్రభుత్వం పాడి రైతులకు రెండు రూపాయల బోనస్ అందిస్తున్న మాట వాస్తవమేనని అయితే రుద్రవరం మండలానికి ఇంకా నిధులు డివిజన్ స్థాయిలోని పాల కేంద్రం అధికారులు బోనస్ ను ఇంకా పంపలేదు వచ్చిన వెంటనే పాడి రైతులకు రెండు రూపాయల బోనస్ ను అందిస్తాము.

లంచం ఇచ్చాను...బిల్లు మంజూరు చేయండి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: తాను నిర్మించుకున్న ఇంటికి బిల్లు మంజూరు కావాలంటే రూ. 5000 ఇవ్వాలని వర్క్ ఇన్స్పెక్టర్ తెలియజేయడంతో డబ్బులు చెల్లించానని, ఇంతవరకు బిల్లు మంజూరు కాలేదని లబ్ధిదారుడు కొట్టం రామయ్య అధికారులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో హౌసింగ్ డిఈ నాగరాజుకు మండల కేంద్రమైన ఉయ్యాలవాడకు చెందిన లబ్ధిదారుడు కొట్టం రామయ్య గతంలో ఇక్కడ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సుబ్బరామయ్యకు డబ్బులు ఇచ్చానన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, వ్యవసాయ అధికారి రాజేంద్ర కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రాజకీయ పార్టీలకు కుల మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ అన్నారు. సోమవారం జూపాడుబంగ్లా మండలంలోని 80 బన్నూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వారికి తెలియజేస్తూ, బుక్లెట్ అందజేసి లబ్ధిదారులు పొందిన సంక్షేమ ఫలాల గురించి వారికి వివరించారు. తాసిల్దార్ పుల్లయ్య యాదవ్, ఎంపీడీవో మంజుల వాణి ,ఈ ఓ ఆర్ డి మని మంజరి ,ఏవో కృష్ణారెడ్డి ,ఎంఈఓ మోహన్, వెలుగు ఏపీఎం అంబమ్మ, ఏపీవో గౌరీ బాయ్, ఏఈలు నాగేంద్ర, బషీర్, సిఐ సుధాకర్ రెడ్డి ,ఎస్ఐ వెంకటసుబ్బయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు రమేష్ గౌడ్, మహేశ్వరి, కర్ణాకర్ రెడ్డి, శివానందరెడ్డి, ఉస్మాన్ భాష, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: కళాశాల విద్యార్థులు చదువులొ రానిస్తు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని రాంకో సిమెంట్ పరిశ్రమ ప్రెసిడెంటు రెడ్డి నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు

ప్రిన్సిపల్ శ్రీనివాసులతొ కలిసి ఆయన విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ ను అందించారు. ఈ సందర్భంగా రెడ్డి నాగరాజు మాట్లాడుతూ కళాశాల క్రీడ మైదానాన్ని విద్యార్థుల క్రీడా పోటీల కోసం రు1.14 లక్షలతొ తీర్చిదిద్దామని తెలిపారు. గతంలో క్రీడమైనమంతా కంప చెట్లు పెద్దపెద్ద బండరాళ్లతో ఉండి విషపురుగులు సంచరించేవని కళాశాల యజమాన్యం సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు.సిఎస్ఆర్ నిధుల కింద క్రిడా మైదానాన్ని అభివృద్ధి పరిచి సమస్యను పరిష్కరించామన్నారు. విద్యాలయాలలొ అభివృద్ధి మౌలిక సౌకర్యాల కోసం అన్నివేళలా తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో రాంకో జీఎం రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే ప్రమాదాల నివారణ

విశాలాంధ్ర-డోన్ రూరల్: జాగ్రత్తలతోనే ప్రమాదాలను నివారించవచ్చని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక షాదీ ఖానా లో 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులకు కరపత్రాల ద్వారా వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, వాహనాలు

నడిపేటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన చిహ్నాలను గమనిస్తూ వాహనాలను నడపాలని డ్రైవర్లకు సూచించారు. అనంతరం మోటార్ వాహన ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు, రోడ్డు భద్రత మరియు వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. సీనియర్ న్యాయవాది నాగభూషణం రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి శివరాం, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు అన్వర్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక బసిరెడ్డి డిగ్రీ కాలేజ్ నందు సోమవారం 34వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను కాలేజీ ప్రిన్సిపల్ సూది రెడ్డి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు ఆర్టీవో తిమ్మరుసునాయుడు,

నందికొట్కూరు అర్బన్ సీఐ విజయభాస్కర్, అడ్వకేట్ రాముడు హాజరై జాతీయ రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శ్లోకా స్కూల్ అధినేత సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి, ఏఎస్ఐ సుబ్బారెడ్డి, కాలేజీ సిబ్బంది, పాల్గొన్నారు.

మహారాజ శ్రీ గౌ॥ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, డోన్ కోర్టు నందు

O.S 207/2021

జి.మహాలక్ష్మి ....వాదీ

VS

1.ఎన్. నాగమద్దయ్య S/O నారాయణ
2.ఎన్.మధుశేఖర్ S/O నాగమద్దయ్య
3 ఎన్.మాధవి D/O నాగమద్దయ్య
4 ఎన్.మధు సుధాకర్ S/O నాగమద్దయ్య
5 ఎన్. శ్రీలత D/O సుంకన్న
అందరిది కర్నూలు పట్టణం, కర్నూలు జిల్లా
.....ప్రతివాదులు

2వ ప్రతివాదికి సమన్లు

పై దావా నందు వాది తన భాగం కొరకు పై పైకోర్టు నందు దావా దాఖలు చేసి యున్నారు. కోర్టు వారు పలుమార్లు సమన్లుపంపిన మీరు తీసుకోనందున ,పత్రిక ముఖముగా తెలియజేయునది ఏమనగా మీ హాజరు కోరి 09-02-2023న పై కోర్టు నందు వాయిదా వేసి యున్నారు. కావున పై తేదీన మీరు గాని లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకేమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెల్పుకోగలరు. లేని పక్షంలో మీ పరోక్షంగా తీర్మానం చేయుబడునని తెలియజేయుటమైనది.

వాయిదా:09-02-2022

బి. భాస్కర్
వాదీ యొక్క వకీలు

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-బనగానపల్లె : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో విప్లవ జ్యోతి సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలు గ్రంథాల యాధికారి జలాల్ బషీర్ అహ్మద్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు మరియు గ్రంథాలయ పాఠకులు వై.మదన్ మోహన్ రెడ్డి, టి.శివ, అజ్మీర్ హుస్సేన్ నాయక్,బి.సి.మద్దిలేటి రెడ్డి పాల్గొన్నారు.

పగిద్యాల : మండల పరిధిలోని పాలమర్రి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంషుర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు అహింస మార్గంలో స్వాతంత్రం సంపాదించేందుకు కృషి చేశాడని, సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హిందూ ఫౌజు సంస్థను నెలకొల్పి స్వాతంత్ర ఉద్యమానికి కృషి చేశాడని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినీల, మల్లయ్య, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర మరువలేనిదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలియజేసారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నేతాజీ దేశానికి చేసిన సేవలను కొనియా డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు,శాస్త్రి,వినయ్ కుమార్,రాజశేఖర్ రెడ్డి రవీంద్రారెడ్డి, ప్రసాదు, జయన్న,మహబూబ్ బాషా,దాదాపీర్ పాల్గొన్నారు.

భూ దందా చేశానని నిరూపిస్తే దేనికైనా సిద్ధమే

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని పొలాలు, స్థలాలను కబ్జాచేశానని నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనని వైఎస్ఆర్సిపి జిల్లా కమిటీ సభ్యులు జంగాల పెద్దన్న అన్నారు. సోమవారం వారి స్వ గృహమునందు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా జంగాల పెద్దన్న మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ని, స్థలాన్ని పొలాలను కబ్జా చేశాను అనే మాట అవాస్తవం అని వారన్నారు. ఇదే గ్రామానికి చెందిన కరీం భాషా కు ఐదు సెంట్ల స్థలం ఉన్నది, ఆ స్థలంలో అంగన్వాడి కేంద్రానికి మూడు సెంట్ల స్థలాన్ని ఇవ్వడానికి అతను ఒప్పుకున్నాడు. కానీ కరీం భాష పట్టదరుడికి విషయం చెప్పకుండా స్థలం మధ్యలో వారు పునాదులు వేసినందుకు పట్టాదారుడి స్థలానికి ఒకవైపు మాత్రమే తీసుకోమన్నాను కదా మీరు మధ్యన తీసినందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాను, ఆ స్థలంలో ఎటువంటి కట్టడాలు , పిల్లర్లు కానీ లేవు అని పట్టాదారుడైన కరీం భాష బహిరంగంగా చెప్పాడని వారన్నారు. గ్రామ సర్పంచ్ బాలయ్య , ఉస్మాన్ భాష , హబీబా, చాకలి లింగస్వామి, మోహన్ రావు, దిలీప్, తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, SHAIK RESHMA BEGAM (old name) S/o SHAIK ANSAR HUSSAIN, H. No. 25-419-2D1, Saleem Nagar, Sanjeeva Nagar, Nandyal - 518501, Nandyal Dist. A. P. hereby state that I have changed my name SHAIK RESHMA BEGAM (old name) TO SHAIK RESHMA BEGUM (new name) and known as SHAIK RESHMA BEGUM

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, మంగ్లవారం 24, జనవరి 2023

అధికార పార్టీ కనుసన్నల్లో నాడు నేడు పనులు

విశాలాంధ్ర -నందవరం : మండలం పరిధిలో ప్రభుత్వ విద్య సంస్థల్లో నిర్వహిస్తున్న నాడు నేడు పనులు అధికార పార్టీ కనుసైగల్లో నడుస్తుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర, పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేంద్ర బాబు, టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక నందవరం మండల పరిధిలోని విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టఆత్మకంగా ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్ విద్యాసంస్థల దీటుగా అభివృద్ధి పరచాలని నాడు నేడు పథకం తీసుకొచ్చి అద్దాల మెడల ప్రభుత్వ విద్యా సంస్థలను మెరుగు పరచాలని సీఎం జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వ విద్యాసంస్థలను బాగు కోసం ఎంతో కృషి చేస్తుంటే స్థానిక నాయకులు మాత్రం వారి వ్యక్తిగత ప్రయోగాల కోసం ప్రభుత్వ అధికారులను అడ్డు పెట్టుకొని నాసికంగా పనులు నిర్వహిస్తున్నారని,నాడు నేడులో నిలువు దోపిడి చేస్తున్నారని అన్నారు.. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అలాగే అధికార పార్టీ నాయకులు వారి స్వలాభలకోసం కాంట్రాక్టర్, ప్రధానోపాధ్యాయులను వారు చెప్పేనట్లు వినాలని హుకుం జారీ చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధికారులు దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు శివ, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలి

విశాలాంధ్ర-ఆదోనిటౌన్: ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఆపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష కార్యక్రమం సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.సుదర్శన్,ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఓ.బి. నాగరాజు నాయకత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యతోపాటు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిబి.గిడ్డయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం చేపట్టిన అనంతరం విశాఖ ఉక్కుతోపాటు దేశంలోని ప్రధాన పరిశ్రమలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతున్నాయని మండిపడ్డారు. ప్రధాని మోదీ అదాని, అంబానీలకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేసులకు భయపడి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు తాకట్టు పెడుతున్న ఈ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు టీ.వీరేష్ ,సిపిఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్, సీపీఐ పెద్దకడబూరు మండల కార్యదర్శి వీరేష్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు ఏ.విజయ్, లక్ష్మీనారాయణ ఏఐటీయూసీ కార్యదర్శి ప్రకాష్ నాయకులు కల్లుబావిరాజు, షేక్షావలి ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి వై.టి. భీమేష్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రమేష్, సిపిఐ నాయకులు కొత్తూరు ఈరన్న మరాటిగేరి నాగరాజు, కల్లుబావి నరసింహులు పాల్గొన్నారు.

కంకర మిషన్ల కాలుష్యాన్ని అరికట్టాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్‌లోని

సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కంకర మిషన్ల కాలుష్యంతో ఉలిందకొండలో రైతుల పంటపొలాలు దెబ్బతింటున్నాయని,పంట రక్షణ కోసం కాలుష్యాన్ని అరికట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావుకు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే జగన్నాథం, సిపిఐ కర్నూల్ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి మహేష్ ,నగర కార్యవర్గ సభ్యులు బీసన్న నగర నాయకులు బాబాయ్య కలెక్టర్‌ను కలిసి వారిలో ఉన్నారు.కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామం పొలాలలో ఉన్నటువంటి కంకర మిషన్లు నుండి వెలువాడుతున్న కాలుష్యం వలన రైతులు పండిస్తున్న పంటలకు పంటలు దిగుబడి సరిగా రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్‌కు వారు వివరించారు. కంకర మిషన్ల నుండి వచ్చే దుమ్ము ధూళితో రోడ్డువెంట వెళుతున్న వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే కంకర మిషన్లను రోడ్ల పక్కన నుండి పొలాల మధ్యలో నుండి తరలించి సుదూర కొండ ప్రాంతాల్లో పెట్టాలని వారు కలెక్టర్కు వివరించారు. లేని పక్షంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పొలాల రైతులను సమీకరించి ఆందోళన చేపడుతామని వారు స్పష్టం చేశారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర-కర్నూలు లీగల్ : నగరంలోని మాంటేశ్వరి స్కూల్ లో

నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో లో 66 వ రాష్ట్ర స్థాయి స్కూల్ ఆటల పోటీలలో ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై సోమవారం నార లోకేష్ గారి పుట్టిన రోజు సందర్భంగా క్రీడా కారులతో కేక్ కట్ చేపించిన,టీడీపీ నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి , ఈ కార్యక్రమంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి కర్నూలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ,యాదవ్ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి ,స్కూలు గేమ్స్ఆర్గనైజింగ్ మెంబర్లు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యార్థి దశ నుండే పుస్తక పఠనం అలవర్చుకోవాలని మండల విద్యాధికారి మస్తాన్ వలి, ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి,లు సూచించారు. సోమవారం పట్టణంలోని మగ్రో పేట బాలికల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 23 మంది శాఖ గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవడం అభినందనీయ మన్నారు. విద్యార్థి దశ నుండే పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడం వల్ల క్రమశిక్షణ కలిగి, విజ్ఞానం పెరిగి భవిష్యత్తులో పోటీ పరీక్షల లో మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు.గ్రంథాలయ అధికారి రామ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసిం సాహెబ్ పాల్గొన్నారు.

ఇళ్లపై వెళ్లిన విద్యుత్ తీగలు తొలగించాలి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో ఇళ్లపై వెళ్లిన విద్యుత్ తీగెలు తొలగించాలని గ్రామస్తులు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అంకాలమ్మ దేవాలయం వెనుక దాదాపు 100 ఇళ్లు ఉన్నాయన్నారు. కొందరు ఇళ్లు నిర్మించుకుంటున్నారని, 33 విద్యుత్ తీగెలు ఇళ్లపై వెళ్లడంతో నిర్మాణానికి అడ్డంకిగా మారాయన్నారు. కావున జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చొరవతీసుకొని ఇళ్లపై ప్రమాదకంగా మారిన విద్యుత్ తీగెలు తొలగించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాధాకృష్ణ, తిక్కయ్య, హనుమంతు, తాయన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన వైసీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-ఆస్పరి : రాష్ట్రంలో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘువేంద్ర ఆధ్వర్యంలో మంత్రి జయరాం, ఆయన సోదరులు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైకాపా తాలూకా ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి లకు పూలు చల్లుతూ బానసంచా పేల్చి గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సచివాలయ కేంద్రంలో ఉద్యోగులు, వాలంటరీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ క్యాలెండర్ ను అందజేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి ఆలూరు వైకాపా మండల కన్వీనర్ లు పెద్దయ్య, వీరేష్, మాజీ కన్వీనర్ సుంకర రామాంజనేయులు, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, సొసైటీ సీఈవో అశోక్, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, ఎంపీటీసీలు మహాలక్ష్మి, తిమ్మప్ప, ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ప్రకాష్, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్, కౌలిట్లయ్య, రాజన్న గౌడ, రాధాకృష్ణ, నాయుడు, వీరేష్ వర్మ , విజయ్ కుమార్, నరసింహులు, ఆలీ భాష, గఫూర్, రంగన్న, రాజశేఖర్, బాలరాజు, మహానంది, అంజి, రాజు సచివాలయం పాల్గొన్నారు.

ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేత

విశాలాంధ్ర-మద్దికెర:మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఒకేషనల్ ట్రైనింగ్ సర్టిఫికెట్లను సోమవారం ప్రధానోపాధ్యాయులు సరిత అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ విద్యార్థులకు డిజిటల్ సేవలను దగ్గర చేసేందుకు ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షర అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఆఫ్రిసియేషన్ డిజిటల్ లిటరసీ సర్టిఫికెట్లను అందించారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర-పాణ్యం : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పాణ్యం

కస్తూర్బా స్కూల్లో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు మరియు జాతీయ బాలిక దినోత్సవం జనవరి 24 జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పాణ్యం మండలం కస్తూర్బా పాఠశాలకు మందులు పంపిణీ చేసిన రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ రేపు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల బ్రాంచ్ ఆధ్వర్యంలో పాణ్యం మండలంలోని కస్తూర్బా స్కూల్ నందు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని విద్యార్థులకు రక్త గ్రూపులు పరీక్ష చేయడంతో పాటు బాలికలకు అవసరమయ్యే మందులు పంపిణీ చేయడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మారుతి కుమార్ తెలిపారు. ముఖ్యఅతిథిగా పాణ్యం మండల విద్యాధికారి ఆర్ కోటయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి, ఉస్మాన్ భాష, ఐసిడిఎస్ డిసిపిఓ శారద, కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కళ్యాణి, ఎన్సిసి కోఆర్డినేటర్ విజయ్ కుమార్, రెడ్ క్రాస్ డీఎఫ్ఓ రాజునాయక్, ల్యాబ్ టెక్నీషియన్ చాంద్బాషా పాల్గొన్నారు.

టిడ్కో గృహాల బాధితుల సంతకాల సేకరణ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని రాజీవ్ గృహకల్పలో

సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో టిడ్కో, జగనన్న కాలనీ ఇండ్ల బాధితులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె.లలితమ్మ,సిపిఐ నగర సహాయ కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి,సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు బిసన్న, అన్వర్, రాజీవ్ గృహకల్ప శాఖ నాయకులు రామాంజనేయులు, గిడ్డయ్య, ఆచారి, ఈశ్వరు, మోహన్, నారాయణమ్మ, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ చాలామంది టిడ్కో గృహాలకు మేము డబ్బులు కట్టి ఉన్నాము మాకు ఇంతవరకు మాకు ప్రభుత్వం ఇండ్లు కేటాయించలేదని సిపిఐ నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 6న కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టామని,టిడ్కో లబ్ధిదారుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెల్దుర్తి : పట్టణంలో రెండు కిలోమీటర్ల దూరంలో జగనన్న కాలనీ మూడున్నర సంవత్సరాలు అవుతున్న మొదలు కానీ జగనన్న కాలనీ పనులు జగనన్న కాలనీ తక్షణమే ప్రజలకు అనువైన స్థలాలలో పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలి జగనన్న కాలనీలో అరకొర సౌకర్యాలు ఇంటి నిర్మాణాలు జరగడం లేదు నిజమైన లబ్ధిదారులకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీకి పేదవాళ్లకు ఇంటి నిర్మాణానికి

ఐదు లక్షల ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.జగన్నాథం సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం 11 గంటలకు జగనన్న కాలనీ పరిశీలిస్తూ కొండల్లో గుట్టల్లో అడవులలో ఇండ్ల పట్టాలు ఇవ్వడం అధికారులు పూర్తిగా విఫలమని వారన్నారు.తక్షణమే జగనన్న కాలనీ ప్రజలకు అనువైన స్థలాలు కేటాయించి పట్టాల పంపిణీ చేయాలని లేని పక్షంలో లబ్ధిదారులందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.సిపిఐ పట్టణ కార్యదర్శి గిరిబాబు మండల నాయకులు మాధవ్ కృష్ణ బాలురాజు సహాయ కార్యదర్శి చిన్నమాదులు నాయకులు ఎల్లప్ప చిలిపి కృష్ణ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోనెగండ్ల:మండల కేంద్రమైన గోనెగండ్ల లో సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో గోనెగండ్లలో జగనన్న ఇంటి నిర్మాణాలకు 1,80,000 నుండి 5 లక్షల పెంచాలని గోడపత్రికలు విడుదల చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్ , మండల కార్యదర్శి నాగప్ప ,సహాయ కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ అధికార వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీలలో భాగంగా నిరుపేదలకు గ్రామాలలో ఇచ్చిన హామీలు నెరవేర్చ లేకపోయింది, తక్షణమే ప్రభుత్వం గ్రామాలలో పేదలకు మూడు సెంట్ల స్థలం పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి, అలాగే ఇంటి నిర్మాణాలకు 1,80,000 నుండి 5లక్షలకు పెంచాలి అని తెలిపారు.శ్రీనివాసులు,గిడ్డయ్య ,శ్రీరాములు,చాలు చాంద్బాషా, జయరాముడు, పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-మద్దికెర:అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా వాలంటీర్లు విధులు నిర్వర్తించాలని పత్తికొండ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు కొమ్మలూరి పకీరప్ప,వైస్ ఎంపీపీ మహేష్ రెడ్డి,సర్పంచ్ విజయుడు అన్నారు సోమవారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో వాలంటీర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే దిశగా పరిపాలన చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులను వాలంటీర్లు సత్కరించారు. సచివాలయం కన్వీనర్ గంపల వెంకటేశ్వర్లు,ఈవో సంజప్ప, పాల్గొన్నారు.

ప్రజల అర్జీలను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-కర్నూల్ సిటీ : ప్రజల అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని నగరపాలక సంస్థ ఉప కమిషనర్ ఎస్వీ రమాదేవి అన్నారు. సోమవారం నగరపాలకు సమావేశంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ మునిసిపల్ పార్కును మరమ్మత్తులు,నీటి సరఫరా

వ్యవధి పెంచాలని, సోమిశెట్టి నగర్‌లో మురుగు నీటిని శుభ్రం చేయాలని, ఫోర్త్ క్లాసు ఎంప్లాయిస్ కాలనీలో రోడ్లు, డ్రయనేజీ , మంచి నీటి సరఫరా, పార్కులు , పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఎస్ఈ శేషసాయి , సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ చిన్నరాముడు, ఆర్.వో.జునీద్,హెల్త్ సూపరింటెండెంట్ సుబ్బన్న, శానిటరీ సూపర్వైజర్ నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-పత్తికొండ: బీసీల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి క్రాంతి నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తనను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందని విలేకరులకు తెలిపారు. బీసీలకు రాజ్యాధికారం కోసం పోరాడుతామన్నారు.చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అరవింద్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

11న లోక్ అదాలత్

విశాలాంధ్ర-కర్నూల్ లీగల్ : ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలమేరకు కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్ శ్రీనివాస రావు నేతృత్వంలో జరిగే జాతీయ లోకదాలత్ లను జయప్రదం చేయాలని, సత్వర పరిష్కారంకోసం రాజీ పడ్డ కేసులను త్వరితగతిన పూర్తి చేసుకోవడాని ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫిబ్రవరి 11వ తారీఖున నిర్వహించే జాతీయ లోకదాలత్ తో పాటు ఈ సంవత్సరంలో మరో 3 జాతీయ లోకదాలత్ లు 3 ప్రత్యేక లోకదాలత్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాలలో ఇప్పటికే పలుమార్లు పోలీసు అధికారులతో పాటు వివిధ శాఖల ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

జిరాక్స్ మిషన్ విరాళం

విశాలాంధ్ర-మద్దికెర:మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలోని కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలకు ఆ పాఠశాలలో విద్యను అభ్యసించిన 1983-84 వార్షిక సంవత్సరం పూర్వ విద్యార్థులు జిరాక్స్ మిషన్ ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగస్టీన్ కు విరాళంగా అందించారు. పూర్వ విద్యార్థులు ఆర్టీసీ మల్లికార్జున,రామకృష్ణ,మురళి మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యార్థం అందించామన్నారు.చదువుకున్న పాఠశాలకు సహకారం అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ఘనంగా నేతాజీ జయంతి

విశాలాంధ్ర-హొళగుంద : ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం హెడ్మాస్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని ఘనంగా జరిపారు నేతాజీ చిత్రపటానికి హెడ్మాస్టర్ గోపీనాథ్ ఉపాధ్యాయులు మల్లికార్జున సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- పత్తికొండ: పట్టణంలోని శాంతి టాలెంట్ హై స్కూల్ లో స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నేతాజీ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఉపాధ్యాయులు నాగరాజు,హమీద్,రహంతుల్లా, నబి రసూల్, విజయభారతి, మహబూబ్ బీ, రేష్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ చిత్ర హాజరు తొలగించాలి

విశాలాంధ్ర-ఆదోని టౌన్: అంగన్వాడి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు

వచ్చిన ముఖచిత్ర హాజరను తొలగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర సమితి సభ్యులు గౌసియా, పట్టణ గౌరవాధ్యక్షులు టీ.వీరేష్, పట్టణ కార్యదర్శి జానకి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ముఖచిత్ర హాజరు వర్తింపజేసిన ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినప్పుడే ముఖచిత్ర హాజరును వర్తింప చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని చెల్లించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ పట్టణ, అధ్యక్ష కార్యదర్శులు శారద నాయకులు ప్రభావతి, గీత పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వెల్దుర్తి : ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ స్థానిక వెల్దుర్తి ఏఐటీయూసీ అనుబంధం అయినా ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్ర కార్యదర్శి జై లలితమ్మ ఆధ్వర్యంలో సోమవరాం స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని

డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాజుడ్యూటీని ఆంధ్రప్రదేశ్లో అమలు చేయాలి ప్రతినెల ఐదవ తేదీ గౌరవా వేతనంతో పాటు సంపూర్ణ పోషణ బిల్లులు కరెంట్ బిల్లులు ఈవెంట్ బిల్లులు చెల్లించాలని కోరారు. ప్రతినెల 1వ తేదీ రేషన్ డీలర్లకు క సెంటర్ కు చేర్చాలి రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. రిటైర్మెంట్ అయ్యే వేతనం లో 50 శాతం పెన్షన్ సౌకర్యం కల్పించాలి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఫేస్ అతెంటి కేషన్ అటెండనేషన్ తీసేయాలి మొదలగు డిమాండ్లపై ప్రభుత్వం చొరవ తీసుకొని అమలు చేయాలన్నారు. పాల్గొన్న వారు బి మాధవ స్వామి ఏఐటియుసి మండల అధ్యక్షుడు. ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మండల అధ్యక్షురాలు ఈదమ్మ మండల కార్యదర్శి విజయ్ కుమారి.సరస్వతి మహాలక్ష్మి వరలక్ష్మి రేణుక షబానా భాను జ్యోతి రామలక్ష్మి సుజాత పాల్గొన్నారు

విశాలాంధ్ర-ఆస్పరి : జిల్లాలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అనేక సమస్యల నడుమ విధులు నిర్వహిస్తున్నారని, తక్షణం వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సరోజమ్మ, ప్రమీలమ్మ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో అంగన్వాడీలు వినతి పత్రాన్ని అందజేశారు.ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు చిట్టెమ్మ, నాగమణి, ఎలిజిబెత్ రాణి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : అంగన్వాడి వర్కర్ల కు ఫేషియల్ యాప్ ద్వారా అటెండెన్స్ ను రద్దు చేయాలని, అలాగే పర్యవేక్షణ పేరుతో అధికారుల వేధింపులు ఆపాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) జిల్లా సహాయ కార్యదర్శి టి.శ్రీదేవి,ఏఐటీ యూసీ మండల గౌరవ అధ్యక్షులు ఎం.నరసరావులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దేవనకొండ మండల తాసిల్దార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఏఐటియుసి నాయకులు కృపమ్మ,సుల్తాన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం

విశాలాంధ్ర-హొళగుంద : విద్యార్థుల విద్యా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ పోరాడుతామని మండల టిడిపి కన్వీనర్ వీరన్న గౌడ్ అన్నారు. హొళగుందలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వవిద్యా పరిరక్షణ దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పనిచేసిన కాలంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు స్కాలర్షిప్లు విదేశీ విద్య ఉద్యోగ ఉపాధి కల్పించారని స్పష్టం చేశారు. వైయస్ జగన్ పాలలో విద్యార్థులకు అరకొర వసతులు దొరుకుతున్నాయని ఆరోపించారు. విద్యార్థుల సమస్యల కోసం టిడిపి పార్టీ టిఎన్ఎస్ఎఫ్ సంఘం ఎల్లప్పుడూ అండంగా నిలిచి సమస్యల

పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏరిస్వామి ,మగ్రిస్వామి ,వీరేష్ ,గాది లింగ ,హనుమంతు ,తిక్క స్వామి ,సిద్దు, పాల్గొన్నారు టిఎన్ఎఫ్ చేవ చేపట్టిన దీక్షకు టిడిపి మండల కన్వీనర్ వీరన్న గౌడ్ సంపూర్ణ మద్దతు పలికారు.

జిల్లా పరిషత్ హై స్కూల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు శ్రీరంగ డిమాండ్ చేశారు. టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్య పరిరక్షణ దీక్షకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్ ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు కాకి గాది లింగ మండల ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు మల్లయ్య పాల్గొన్నారు.